క్లుప్తంగా

విరాళాల అందజేత


విరాళం అందజేస్తున్న దాతలు

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో రామాలయం, శివాలయం నిర్మాణాలు చేపడుతున్నారు. కాగా గ్రామానికి చెందిన ఉడుతలపెల్లి రాజమ్మ–రాజేశ్వర్‌రావు దంపతులు రూ.50,116, ముదురు రాజ్యలక్ష్మి–ఐలయ్య దంపతులు రూ.10,116లు విరాళాన్ని సర్పంచ్ వెన్ను శృతి, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో మోహన్‌రావు, సంపత్‌రావు, వెంకటేశ్వర్‌రావు, సంపత్‌రావు, కుమారస్వామి, దేవేందర్, సమ్మయ్య పాల్గొన్నారు.

చేయూత

సంగెం : మండలంలోని పల్లారుగూడ గ్రామానికి చెందిన బొమ్మ విజయ్‌కుమార్ ఇటీవల మృతిచెందాడు. కాగా బాధిత కుటుంబానికి గ్రామస్తులు, దాతలు ముందుకు వచ్చి రూ.93 వేలు నగదు సేకరించారు. అనంతరం నగదును పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను విజయ్‌కుమార్ కూతురు సముద్రకు అందజేశారు. సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి, ఎంపీటీసీ గుగులోత్ వీరమ్మ, ప్రధానోపాధ్యాయులు కొంతం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



నర్సంపేట : నర్సంపేటలోని 3వ డివిజన్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్త మచ్చకంటి మనోజ్ తండ్రి నర్సింహస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం నర్సింహస్వామి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం అందించారు. అనంతరం సాయంత్రం నర్సింహస్వామి మృతి చెందారు. పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్లు అంజలి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



దుగ్గొండి : ఉద్యోగ జీవితంలో బదిలీ ఒక మజిలీ లాంటిదని తహసీల్దార్ సంపత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న బాలాజీ వరంగల్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలో వీఆర్వోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. తహసీల్దార్ సంపత్, నాయబ్ తహసీల్దార్ హుస్సేన్, గిర్దావర్ ఆనంద్‌కుమార్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి..



చెన్నారావుపేట : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న లింగాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లడె రవీందర్‌ను పలువురు ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం పాఠశాల విద్యా కమిటీ ఆధ్వర్యంలో విద్యా కమిటీ బాధ్యులు, ఉపాధ్యాయులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తప్పెట రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ నమిండ్ల సురేష్, జిల్లా పరిషత్ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ తాళ్లపల్లి స్వామి, ఉపాధ్యాయులు రవి, బ్రహ్మాచారి, గంగాధర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా గద్దె కూల్చివేత

నడికూడ : మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో ఇటీవల నిర్మించిన బీజేపీ జెండా గద్దెను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. ఈ సందర్భంగా జెండా గద్దెను పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతి, పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. బీజేపీ ఎదుగుదలను ఓర్వలేక బీఆర్ఎస్ గూండాలు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, జయంతి లాల్, పాల్గొన్నారు.

పోలీసుల విచారణ

బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడి ఫిర్యాదు మేరకు ఘటనా స్థలిని రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై అనిల్ సందర్శించి విచారణ చేపట్టారు. నిందితుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వర్ధన్నపేట: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమేష్



ఖానాపురం: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్



చెన్నారావుపేట: జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ సత్యనారాయణరెడ్డి



నల్లబెల్లి: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్సై రాజారాం



మువ్వన్నెల జెండా రెపరెపలు

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు ఆవిష్కరించి గీతాలాపనలు చేశారు. ఆయా మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలలో, పోలీస్ స్టేషన్‌లలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పలు గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జెండా ఎగురవేసి వందనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


నర్సంపేట రూరల్: కోర్టులో న్యాయమూర్తి శిరీష


సంగెంలో..


నర్సంపేట: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది తదితరులు


నర్సంపేట: ఆర్డీఓ కార్యాలయంలో..


నర్సంపేట రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో..


దుగ్గొండి: తహసీల్దార్ కార్యాలయంలో..


నెక్కొండ: గ్రామపంచాయతీ కార్యాలయంలో..


పర్వతగిరి: జ్యోతి ప్రజ్వలన చేసి ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ దయాకర్


రాయపర్తి: ఎంపీడీఓ కార్యాలయంలో..


రాయపర్తి: తహసీల్దార్ కార్యాలయంలో..


పర్వతగిరి: తహసీల్దార్ కార్యాలయంలో..


వర్ధన్నపేట: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్


చెన్నారావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో..


వర్ధన్నపేట: జెండా ఆవిష్కరణలో రవీందర్


నెక్కొండ: వేషధారణలో చిన్నారులు


నల్లబెల్లి: పూలమాల వేస్తున్న ఎంపీపీ సునీత


సంగెం: తహసీల్దార్ కార్యాలయంలో..


నర్సంపేట: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


దుగ్గొండి: దేశనాయకుల వేషధారణలతో..


ఖానాపురం: జెండావిష్కరణ చేస్తున్న ఎంపీడీఓ

ఆర్‌ఎంపీలకు అండగా ఉంటా..


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : ఆర్‌ఎంపీ వైద్యులకు అండగా ఉంటానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆర్‌ఎంపీ సంఘం మండల అధ్యక్షుడు పుట్ట హనుమయ్య గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిలో ఆర్‌ఎంపీలకు ప్రాధాన్యత ఇస్తామని, ఆర్‌ఎంపీల ఆరోగ్య సేవా కేంద్రానికి రూ.20లక్షలను మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గ ఆర్‌ఎంపీల సమస్యలపై మొదటి సారిగా అసెంబ్లీ ప్రస్తావించానని తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు వైద్యాన్ని అందించడంలో ఆర్‌ఎంపీల పాత్ర ముఖ్యమైందన్నారు. ప్రభుత్వం ద్వారా మీ సేవలకు తప్పక తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్‌ఎంపీల సంఘం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, అన్ని మండలాల అధ్యక్షులు, ఆర్‌ఎంపీలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి


పర్వతగిరి: టీజీఓ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు

పర్వతగిరి : జిల్లా అభివృద్ధికి ఉద్యోగులు, అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా నూతన సంవత్సర డైరీని మంత్రి ఎర్రబెల్లి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గెజిటెడ్ అధికారుల సహకారంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందజేస్తున్నామన్నారు. జిల్లాలో టీజీఓ సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమి కేటాయించడానికి కలెక్టర్‌కు ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. టీజీఓ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షుడు అంజద్‌అలీ, కార్యదర్శులు ఫణికుమార్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కిరణ్‌కుమార్ గౌడ్, కోశాధికారులు నాగనారాయణ, ఈగ వెంకటేశ్వర్లు, డీసీఓ సంజీవరెడ్డి, సీపీఓ జీవరత్నం, అన్వర్ హుస్సేన్,సంతోష్, పాక శ్రీనివాస్, డాక్టర్ మహేష్‌కుమార్, మాధవరెడ్డి, రఘుపతిరెడ్డి, రాజేష్‌కుమార్‌గౌడ్, సుధీర్‌కుమార్, రామ్‌చందర్‌రావు, రాజేష్‌కుమార్, లక్ష్మణరావు, శ్రీనివాస్, హేలునాయక్, అజార్‌షరీఫ్, బాలునాయక్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట : పట్టణంలోని ఓ డిగ్రీ కళాశాలలో చాత్తాద శ్రీవైష్ణవ క్యాలెండర్‌ను గురువారం జిల్లా అధ్యక్షుడు జి.రంగనాథస్వామి, వర్ధన్నపేట డివిజన్ అధ్యక్షుడు శ్రీపేరంబుదురు శేషగిరిస్వామి, రూపావతి ఆవిష్కరించారు. టి.జ్యోతి, తిరునగరి రమ్య, కృష్ణమూర్తి, పరాంకుశం, శ్రీనివాస్‌స్వామి, అంజలి, శ్రీదేవి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న భారీ వాహనం


విద్యుత్ మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

నెక్కొండ : నెక్కొండలోని రాజరాజేశ్వరీ స్టోన్ క్రషర్ మిల్లు పరిధిలోని 33కేవీ విద్యుత్ స్తంభాన్ని భారీ వాహనం అదుపుతప్పి బుధవారం రాత్రి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓ స్తంభం విరగగా, మూడు లైన్లు దెబ్బతిన్నాయి. కాగా మండలంలోని పత్తిపాక, రెడ్లవాడ, అలంకానిపేట, పర్వతగిరి మండలంలోని పర్వతగిరి, ఏనుగల్లు సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీని కారణంగా ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. విషయం తెలుసుకున్న అధికారులు ఘటన స్థలికి చేరుకొని విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేపట్టారు. సుమారు 6గంటలు శ్రమించి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. మరమ్మత్తు పనులను ఎస్ఈ మధుసూదన్ రావు, నర్సంపేట, వరంగల్ రూరల్ డీఈలు సదానందం, భిక్షపతి, ఏఈలు చిరంజీవి, రవికుమార్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

అరకొర స్థలాలు.. అసంపూర్తి నిర్మాణాలు

- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం
- పూర్తికాని క్రీడాస్థలాలు


కొడ్తిమాటుతండాలో క్రీడాప్రాంగణం ఏర్పాటుపై చర్చిస్తున్న ఎంపీడీఓ సుమణవాణి(ఫైల్)

ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు క్రీడల్లో రాణించడానికి ప్రభుత్వం ప్రోత్సహించే ప్రక్రియ చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం నిధులను సైతం కేటాయించింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికి గ్రామాల్లో ప్రభుత్వస్థలాలు లేకపోవడంతో క్రీడాప్రాంగణాలు అందుబాటులోకి రాకుండా పోతున్నాయి.

ఖానాపురం మండల పరిధిలో 20గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో ప్రతీ గ్రామ పంచాయతీలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయంతో అధికారులు అందుకు తగిన చర్యలు చేపట్టారు. ప్రతీ గ్రామంలో క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దీంతో మండలంలోని పది గ్రామాల్లో అసంపూర్తిగా నిర్మాణాలు చేపట్టారు. నిర్మాణాలు చేసిన ప్రదేశాల్లో గుంతలు, రాళ్లు ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు వీటిని వినియోగించుకోలేకపోతున్నారు. మిగతా 10 గ్రామాల్లో స్థలాలు లభించక ఏర్పాటు చేయలేకపోయారు. తప్పకుండా ఏర్పాటు చేయాలనే ఆదేశాలు ఉన్నప్పటికి గ్రామస్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా పోతుంది. ప్రభుత్వం లక్షలు కేటాయించినప్పటికి స్థలాలు లేక కొన్ని చోట్ల, స్థలాలు ఉన్న పనులు పూర్తిస్థాయిలో చేసి అందుబాటులోకి రాకుండా పోతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రతీ గ్రామంలో క్రీడాప్రాంగణాన్ని ప్రారంభిస్తే యువకులు క్రీడల్లో రాణించడానికి అవకాశం ఉంటుంది.

స్థలాలు లేక ఆలస్యం

ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయిస్తాం. యువకులకు సౌలభ్యంగా ఉండేందుకు క్రీడా మెటీరియల్ అందుబాటులో ఉన్నాయి. స్థలాలు లేక పది గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేయడంలో ఆలస్యం అయింది. మిగతా చోట్ల కూడా స్థలాలు లేక పాఠశాల ఆవరణతో పాటు పల్లెప్రకృతి వనాల సమీపాలలో ఏర్పాటు చేయిస్తున్నాం. పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేయించి అందుబాటులోకి తీసుకువస్తాం.

– సుమణవాణి, ఎంపీడీఓ, ఖానాపురం

గుట్టపై.. తిరంగా



చెన్నారావుపేట : గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని నంబర్ వన్ కాలనీకి చెందిన యువకుడు మాదాసి ప్రవీణ్ గురువారం గ్రామ శివారులోని గుట్టపై జాతీయ జెండాను ఎగరవేసి తన దేశభక్తిని చాటుకున్నాడు. జాతీయ జెండాను గుట్టపై ఎగరవేయడం ఇది రెండోసారి అని తెలిపాడు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఏసోబు, మురళి, బర్ల కార్తీక్, పైస సదానందం, లింగమూర్తి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


సంగెం: కాపులకనపర్తిలో..

సంగెం : మండలంలోని వెంకటాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు, ఎంపీటీసీ గాయపు ప్రచుర్ణ, సుతారి బాలకృష్ణ, సర్పంచ్ పూజారి ఉమాదేవి, ఉప సర్పంచ్ పోశాల కుమారస్వామి, పీఆర్ ఏఈ రమేష్, పంచాయతీ కార్యదర్శి ఖలీల్ పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులు..

సంగెం మండలంలోని కాపులకనిపర్తిలో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులకు నిధులు మంజూరైనట్లు సర్పంచ్ ఎర్రబెల్లి గోపాల్‌రావు తెలిపారు. గురువారం గ్రామంలోని ఎస్సీ శ్మశాన వాటిక నుంచి ఆర్అండ్‌బీ రోడ్, జీపీ నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు రోడ్డు వెడల్పు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సదిరం సారంగం, నాయకులు సారంగపాణి, రాజు, శంకరయ్య, వెంకట్రాజ్యం, చేరాలు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'రాహుల్ సందేశాన్ని గడప గడపకూ చేర్చండి'

గూడూరు : కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశాభివృద్ధికై కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన సందేశాన్ని పార్టీ నాయకులు గ్రామాలలో గడప గడపకూ చేర్చాలని మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని ఐక్యం చేసేందుకు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారన్నారు. ఆ యాత్రను ఆదర్శంగా తీసుకొని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల పీసీసీల ఆధ్వర్యంలో జరుగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు గూడూరులో ఫిబ్రవరి 6 నుంచి మండలంలోని ప్రతీ గ్రామంలో ఆ యాత్రలో రాహుల్‌గాంధీ సందేశాన్ని ఇంటింటికి చేర్చాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కత్తి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ బాలూనాయక్, నూనావత్ విజయ్ పాల్గొన్నారు.